SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 31 | శనివారం, 20 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 31 | SATURDAY, JUNE 20, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## రేపే 'నీట్' పరీక్ష.. సర్వం సిద్ధం

- ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు
- పెన్-అండ్-పేపర్ విధానంలో పరీక్ష
- 22.79 లక్షల మంది దరఖాస్తు
- నిర్దేశిత సమయంలోపే చేరుకోవాలని ఎన్‌టిఏ సూచన

2






## మన తలరాతలు మారేది తరగతి గదుల్లోనే

- ప్రభుత్వం అందించే సంక్షేమం కంటే విద్యే ముఖ్యం
- మీకేం కావాలన్నా నిమిషాల్లో చేసే బాధ్యత నాది
- ఆరుట్ల స్కూల్లో ఇప్పటికే నో అడ్మిషన్ బోర్డు
- గత పదేళ్లలో విద్యా శాఖ విధ్వంసానికి గురైంది
- దాన్ని ఇప్పుడు వికాసం వైపు నడిపిస్తున్నా
- 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 19 (వార్త వేదిక సూర్య): "సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకుని ఇవాళ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా మారిన ముగ్గురిని గవర్నర్‌కి పరిచయం చేశాను. నా సోషల్ వెల్ఫేర్ పిల్లలు దేశాన్ని ఏలే నాయకులు కావాలి. శాస్త్రవేత్తలు కావాలి. ఆనాడు ఒక్క అంబేద్కర్ వస్తేనే ప్రపంచానికి దిక్సూచి అయ్యారు. తెలంగాణ దళిత, గిరిజన, బలహీన వర్గాల నుంచి 100 మంది అంబేద్కర్లు రావాలి. ఆ శక్తి మీలో ఉంది" అని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మన తలరాతలు మారేది కేవలం తరగతి గదుల్లో నేనని, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమం కంటే విద్యే ముఖ్యమని నొక్కిచెప్పారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న 27.50 లక్షల మంది విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు. కిట్ల పంపిణీని గవర్నర్‌తో కలిసి సీఎం రేవంత్ ప్రారంభించారు. మిగతా 2లో..

"ప్రధాని స్ఫూర్తితో డ్రగ్స్ కట్టడి కోసం ఒక గవర్నర్‌గా హిమచల్‌ప్రదేశ్‌లో కార్యక్రమాలు చేపట్టాను. ఇక్కడ ముఖ్యమంత్రితో కలిసి డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరి భాగస్వామ్యంతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. ప్రత్యేక విద్యార్థులకు రూ.1505 తో కిట్, గురుకుల విద్యార్థులకు రూ.3 వేలతో కిట్ ఇస్తున్నట్లు చెప్పారు. కిట్‌లో పుస్తకాలు, యూనిఫాం వంటి సామగ్రి ఉన్నాయి. ఇది కేవలం సామగ్రి పంపిణీ కార్యక్రమం కాదు. సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, మంచి విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, నిబద్ధతకు ఇది నిదర్శనం"

- శివప్రతాప్ శుక్లా, గవర్నర్

## 'గాంధీ సరోవర్'కు కేంద్రం ఓకే

- రక్షణ శాఖ భూముల వినియోగానికి ఆమోదం..
- అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా బాపూ ఘాట్
- 228 ఎకరాల్లో అభివృద్ధి.. అందులో 115 ఎకరాలు
- ప్రభుత్వ భూమి, 30 ఎకరాలు ప్రైవేటు భూమి
- మరో 83 ఎకరాలకుపైగా.. రక్షణ శాఖ భూమి
- విద్య, పర్యాటకం, ఆధ్యాత్మికతలకు నిలయంగా
- సర్కిల్ ఆఫ్ యూనిటీ.. లండన్ ఐ తరహాలో భారీ చరఖా నిర్మాణం
- సింగపూర్ కన్సార్షియం ప్రణాళికలు.. రెండేళ్లలో పూర్తికి సన్నాహాలు
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాద్, జూన్ 19 (వార్త వేదిక సూర్య): బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతిని మంజూరు చేసింది. 83 ఎకరాల రక్షణ శాఖకు సంబంధించిన భూముల్లో మూసీ ప్రాజెక్టుకు అనుమతిచ్చింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ. 533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు ఓకే చెప్పింది. అయితే మరోచోట రూ. 533 కోట్ల విలువైన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి షరతు విధించింది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారత ఆర్మీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూముల బదలాయింపు కీలక మైలు రాయి అని అభివర్ణించారు. మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అక్కడున్న రక్షణ భూములు ఇవ్వాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొద్దిరోజుల క్రితం విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసీ నదుల సంగమ స్థలిలో గాంధీ సర్కిల్



ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడుతున్నామని ఆయనకు వివరించారు. అందుకోసం అక్కడున్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కొద్దిరోజుల క్రితం కోరారు. మిగతా 2లో..




- సంధ్య థియేటర్ ఘటనలో సోమవారం విచారణకు రావాలని నాంపల్లి కోర్టు సమన్లు
- ఈ కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్

హైదరాబాద్, జూన్ 19 (వార్త వేదిక సూర్య): పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు థియేటర్ యాజమాన్యానికి నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం కోర్టు ఎదుట వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ అల్లు అర్జున్‌తో సహా పలువురు నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. 2024 డిసెంబర్ 4న బెనిఫిట్ షో కోసం సంధ్య థియేటర్ వద్ద వేలాది మంది అభిమానులు, ప్రేక్షకులు గుమిగూడారు. అదే సమయంలో హీరో అల్లు అర్జున్ స్వయంగా థియేటర్‌కు వస్తున్నారనే సమాచారంతో ఒక్కసారిగా అక్కడ వాతావరణం అదుపు తప్పింది. అభిమానులు ఒకేసారి లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో ఘోరమైన తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో థియేటర్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన రేవతి అనే మహిళ ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న చిక్కడపల్లి పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. థియేటర్ వద్ద భద్రతా లోపాలు, మిగతా 2లో..

## రైతు డిక్లరేషన్‌ను బొందపెట్టిన సర్కారు

- కేంద్రం ఎంత కొంటే అంత.. అంటూ చేతులెత్తేసిన రేవంత్
- ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపణలు

సిద్దిపేట జూన్ 19 (వార్త వేదిక సూర్య): అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన రైతు డిక్లరేషన్ హామీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బొందపెట్టిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్వయంగా వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారని.. ఇప్పుడు బోనస్ లేదని, అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కూడా కొనుగోలు చెయ్యదని రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారని మండిపడ్డారు. కేంద్రం ఏ పంట కొనమంటే ఆ పంట, ఎంత కొనమంటే అంతే కొంటామని రేవంత్ సర్కారు స్పష్టం చేసిందని.. అంటే రాహుల్ పుట్టినరోజు సాక్షిగా ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను విస్మరించిందని చెప్పారు. ఎన్ని వడ్లు పండించినా కొంటామంటూ గతంలో రాహుల్, రేవంత్‌లు చెప్పిన వీడియోలను ప్రదర్శించారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ చెప్పినదాని ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం జొన్నలు, మక్కలు కొనదని, అంటే రేవంత్ సర్కారు కూడా చేతులెత్తేసినట్టేనని హరీశ్ చెప్పారు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం మక్కలు, జొన్నలు కొని రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల కష్టాన్ని దళారుల పాలు చేయాలని చూస్తున్నావా రేవంత్‌రెడ్డీ? అంటూ మండిపడ్డారు. ఇది రైతుల పట్ల విశ్వాస ఘాతుక క్యాబినెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటల కొనుగోలుపై మిగతా 2లో..





## నిబంధనలు పాటిస్తేనే క్రషర్లకు అనుమతి

2 లో..

- కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చిపెట్టే కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



## యువశక్తితోనే దేశం బలోపేతం

- ఇదే ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
- నేడు పరేడ్ గ్రౌండ్‌లో యోగా డే కౌంట్‌డౌన్ కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 19 (వార్త వేదిక సూర్య): యువశక్తి బలోపేతం అయితేనే దేశం బలపడుతుందనేది ప్రధాని మోదీ ఆలోచన అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం సాధించేందుకు యువతకు సాధికారత కల్పించడం ఒక నేషనల్ మిషన్‌గా మారిందని తెలిపారు. ఏ అభివృద్ధి చెందిన దేశానికైనా అసలైన బలం శ్రామిక శక్తి, యువశక్తే అని పేర్కొన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎం-వీబీఆర్‌వై) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి అవకాశాలు పెంచుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థల యజమానులను అభినందించారు. యువతకు ప్రయోజనాలు అందించేందుకు ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌లో పాల్గొనాలని కోరారు. రైల్వేలు, రహదారులు, పరిశ్రమలు, టెక్నాలజీ, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధికి దోహదపడతాయన్నారు. మిగతా 2లో..



## 25 నుంచి బదిలీలు, పదోన్నతులు తాత్కాలిక బంద్


అమరావతి, జూన్ 19 (వార్త వేదిక సూర్య): గతేడాది డిసెంబరు 15 నుంచి అమల్లోకి వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం స్థానిక కేడర్ల పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియ కోసం పదోన్నతులు, బదిలీలు, కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల అప్‌గ్రేడేషన్, పోస్టుల మార్పును ఈ నెల 25 నుంచి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈలోగా ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతి పొందిన కొత్త పోస్టుల సృష్టి, మార్పులకు సంబంధించిన ఉత్తర్వులు జారీచేయాలని ప్రభుత్వం వివిధ శాఖలను ఆదేశించింది. సెలెక్షన్ పోస్టులకు సంబంధించి డీపీసీ ప్రక్రియ పూర్తి చేయడం, ఇప్పటికే ఆమోదం పొంది, ఖాళీగా ఉన్న పోస్టులకు పదోన్నతుల ఆదేశాలివ్వడం, నిబంధనల ప్రకారం అవసరమైన బదిలీలు, డిప్యూటేషన్ ఉత్తర్వులు ఇవ్వాలని పేర్కొన్నారు.



## పోరాటాల గడ్డ తెలంగాణ

- జనసేన పార్టీ ప్రస్థానం ప్రారంభమైంది ఇక్కడే..
- తెలంగాణ స్ఫూర్తిని పూర్తిగా అర్థం చేసుకున్నా
- తెలంగాణ ఆకాంక్షలు, ఆశలు తీరేలా పని చేద్దాం: పవన్ కల్యాణ్
- మణికొండలో తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయం ప్రారంభం

2 లో..



## బొల్లాకు షరతులతో బెయిల్

గండిపేట భూకబ్జా కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బెయిల్‌పై విడుదలయ్యారు. రంగారెడ్డి జిల్లా కోర్టు శుక్రవారం ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 6న నార్సింగి పోలీసులు బొల్లాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
20 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 31
Follow:



## నిబంధనలు పాటిస్తేనే క్రషర్లకు అనుమతి

**హైదరాబాద్, జూన్ 19 (వార్త వేదిక సూర్య):**

రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చిపెట్టే కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మన వనరులే మన పెట్టుబడి అని పేర్కొన్నారు. ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉప సంఘం శుక్రవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి భట్టి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా చట్టపరమైన నిబంధనలు, పర్యావరణ నియమాలను పాటించే క్రషర్లకే ఇకపై అనుమతులు ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. అలాగే నది ఇసుకతో పోలిస్తే తక్కువ ధరకే లభించే రోబో శాండ్ (ఎమ్-శాండ్) వినియోగాన్ని ప్రోత్సహించాలని కమిటీ భావించింది. పొరుగు రాష్ట్రాలకు ఇసుకను ఎగుమతి చేయడంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. లోయర్ మానేరు, అప్పర్ మానేరు, మేడిగడ్డ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులను ఈ సందర్భంగా కమిటీ సమీక్షించింది. మరోవైపు, గోవా, కేరళ వంటి రాష్ట్రాల తరహాలో మన రాష్ట్రంలోనూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు రాష్ట్ర పెంచాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ముఖ్యంగా టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం విభాగాల్లో ప్రగతి సాధించాలని, వారాంతాల్లో హెలికాప్టర్ టూరిజాన్ని పెంచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ పరిధిలో కొత్త పర్యటక ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. టూరిజం ఆస్తులను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో అభివృద్ధి చేసి సంపద సృష్టించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి క్యాబినెట్‌కు సమర్పించాలని చెప్పారు. రాష్ట్రంలో భూముల విలువల సవరణ చేయడం వల్ల రిజిస్ట్రేషన్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని అధికారులు కమిటీకి వివరించారు.





## యువశక్తితోనే దేశం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

యువశక్తి పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవాలంటే ప్రతి యువకుడికి నాణ్యమైన విద్య, అవసరమైన నైపుణ్య శిక్షణ, మంచి ఆరోగ్యం, సరైన ఉపాధి అవకాశాలు, విశ్వాసం కలిగించే నాయకత్వం, అంకితభావంతో కూడిన పాలన ఉండాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 2020 నుంచి 2025 మధ్య కాలంలో 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 3.45 కోట్ల మంది దేశ శ్రామిక శక్తిలో భాగస్వాములయ్యారని చెప్పారు. రోజ్‌గార్ మేళాల ద్వారా 12 లక్షలకు పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం అపాయింట్‌మెంట్ లెటర్స్‌ను ప్రధానమంత్రి స్వయంగా పంపిణీ చేశారని తెలిపారు. తెలంగాణలోనే 25 వేలకు పైగా సంస్థలు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తమ పేర్లను ఈ పథకంలో నమోదు చేసుకున్నాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంక టస్వామి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర కార్మిక శాఖ కార్యదర్శి హరిచందన దాసరి తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 21న యోగా దినోత్సవాలను పురస్కరించుకొని శనివారం పరేడ్‌గ్రౌండ్‌లో 24 గంటల కౌంట్‌డౌన్ నిర్వహిస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, సినీనటులు, యోగా నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఆయన పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. భారతదేశానికి చెందిన ప్రాచీన యోగ విద్యను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం 200 దేశాల్లో యోగా డే జరుపుకొంటున్నారని చెప్పారు. కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.





# మన తలరాతలు మారేది తరగతి గదుల్లోనే..

(మొదటి పేజీ తరువాయి)

గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువుల తో; వసతి గృహ విద్యార్థులకు 10; పాఠశాల విద్యా ర్థులకు ఏడు వస్తువులతో పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.50.73 కోట్లతో గవర్నర్ చేతుల మీదుగా వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. అందులో రూ.36.65 కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణానికి, క్రీడా మౌలిక సదుపాయాలకు శ్రీకా రం చుట్టగా.. రూ.14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియంలో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ''మీ సోదరుడిగా, ముఖ్యమంత్రిగా మీ రేవంతన్న ఉన్నా డు. మీరు చదువుతారా, ఆటలు ఆడతారా.. మీకేం కావాలన్నా నిమిషాల్లో చేసి పెట్టే బాధ్యత నాది. ఉచిత బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్‌తోపాటు భవిష్యత్తులో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుంది'' అని భరోసానిచ్చారు. గత పదేళ్ల పాలనలో విద్యా శాఖ తీవ్ర విధ్వంసా నికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ''విధ్వంసమైన విద్యా శాఖను వికాసంవైపు నడిపిం చాలని నిర్ణయించాం. అందుకే, మేం అధికారంలోకి రాగానే బడ్జెట్‌లో ఏకంగా 8.5 శాతం నిధులను విద్యా శాఖకు కేటాయించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు కేటాయించాం. దీనిని ప్రభు త్వం 'ఖర్చు'గా కాకుండా 'భవిష్యత్తు పెట్టుబడి'గా చూస్తోంది. ఐటీ, రెవెన్యూ, ఫైనాన్స్ వంటి పెద్ద పోర్ట్‌ఫోలియోలు ఉన్నా.. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందనే నమ్మకంతో విద్యా శాఖను నా వద్దే ఉంచుకుని స్వయంగా పర్యవేక్షిస్తున్నా. గత పదేళ్లు గా హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను పట్టించుకో లేదు. మేం రాగానే డైట్ చార్జీలను 40శాతం పెం చాం. 16 ఏళ్లుగా పెంచని కాస్మెటిక్ చార్జీలను ఏకంగా 200శాతం పెంచాం. అంతేనా.. ప్రతి నెలా ఒకటో తేదీనే వీటిని చెల్లించేలా కఠిన ఆదేశాలు జారీ చేశాం. కుల అసమానతలను తొల గించడమే లక్ష్యం గా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కు విడివిడిగా కా కుండా, అందరూ కలిసి చదువు కునేలా కార్పొరేట్ స్థాయిలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్స్' నిర్మిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరంనాటికి రాష్ట్రవ్యాప్తంగా 119 స్కూళ్లను దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా అందుబాటులోకి తెస్తాం'' అని వివరించారు. ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం చదువుకునే చోటో, ఉద్యోగం కోసం చేసే ప్రయత్నమో కాదని, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల భావోద్వేగ బంధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ''తెలంగాణ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమో, భాషా ప్రయుక్తంగానో ఏర్పడిన రాష్ట్రం కాదు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, ఎంతోమంది కన్నవారి కన్నీటి సాగరంలోంచి ఉద్భవించిన వేదిక. వారి ఆత్మ బలిదానాల వల్లే ఇవాళ మనం ఈ స్థానంలో ఉన్నాం'' అంటూ సీఎం భావోద్వేగానికి లోనయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలింపిక్స్‌లో వెనకబడటం మన ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమన్న సీఎం.. పాలకుల లోపం వల్లే మన బిడ్డలు వెనుకబడ్డారని తప్పుబట్టారు. అందుకే పీపీపీ పద్ధతిలో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, రాబోయే ఒలింపిక్స్‌లో తెలంగాణ బిడ్డలు గోల్డ్ మెడల్ సాధించడమే తన కల అని పునరుద్ఘాటించారు. ఇంగ్లిష్ మీడియం విద్యను తమ పిల్లలకు అందించాలనే పేద తల్లిదండ్రుల కలను సాకారం చేసేందుకు నర్సరీ నుంచి 12వ తరగతి (ఇంటర్) వరకు 'తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ'ని రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ''పైలెట్ ప్రాజెక్ట్‌గా ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆరుట్ల మోడల్ స్కూల్‌లో నర్సరీ నుంచి అడ్మిషన్లు ఇచ్చాం. అక్కడ 1,814 సీట్లున్నాయి. కానీ, మరో 1,500 అదనపు దరఖాస్తులు వచ్చాయి. ఇప్పుడు అక్కడ 'నో అడ్మిషన్' బోర్డు పెట్టే పరిస్థితి వచ్చింది'' అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి బోర్డు పెట్టడం ఉపాధ్యాయు ల పనితనానికి, నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల వైట్ కాలర్ ఉద్యోగాలు ఊడిపోతున్న తరుణంలో, నైపుణ్యంతో కూడిన బ్లూ కాలర్ ఉద్యోగాల కోసం ఐటీఐలను 'అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ)'గా మార్చామని, అక్కడ చేరే పిల్లలకు నెలకు రూ.2,000 స్టైపెండ్‌గా ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా వృత్తి నైపుణ్యాలు అందిస్తున్నామని, ఇంగ్లిష్ మాత్రమే కాకుండా జర్మన్, జపనీస్, సౌత్ కొరియన్ భాషలు నేర్పుతున్నామని, వాటిని అందిపుచ్చుకుని గ్లోబల్ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలకు సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, శాంతను నారాయణ్, అజయ్ బంగా వంటి మన సీఈఓలు ఉంటే సరిపోదని, మనమే యజమానులం కావాలని, తెలంగాణ నుంచి యూనికార్న్ కంపెనీలు రావాలని ఆకాంక్షించారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రీసెర్చ్ ఫండింగ్ కోసం గూగుల్ సంస్థతో ఒప్పందాలు చేసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజరుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ నేత కేశవరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రేపే 'నీట్' పరీక్ష.. సర్వంసిద్ధం

**న్యూఢిల్లీ, జూన్ 19:** నీట్-యూజీ రీ ఎగ్జామ్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరిగే ఈ పరీక్షకు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) అన్ని ఏర్పాట్లు చేసింది. దివ్యాంగ విద్యార్థులకు అదనపు సమయం కేటాయించడంతో వారు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాసేందుకు అనుమతిస్తారు. మన దేశంలో 551 నగరాలతో పాటు విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 22.79 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు పేర్లను నమోదు చేసుకున్నారు. పరీక్షను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్‌టీఏ భారీ యంత్రాంగాన్ని రంగంలోకి దించింది. పర్యవేక్షణ కోసం 674 మంది సిటీ కోఆర్డినేటర్లు, స్వతంత్ర నిఘా కోసం 6,669 మంది అబ్జర్వర్లను నియమించింది. మొత్తం గా 2 లక్షల మందికి పైగా సిబ్బంది విధుల్లో పాల్గొం టున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. ప్రశ్నపత్రాలను జీపీఎస్ అమర్చిన వాహనాలతో, పోలీసు బందోబ స్తు మధ్య తరలించనున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, కేంద్ర కంట్రోల్ రూమ్ ద్వారా నేరుగా పర్యవేక్షిస్తారు. బయోమెట్రి తో పాటు అత్యాధునిక మెటల్ డిటెక్టర్లతో క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులను లోపలికి అను మతిస్తారు. బయోమెట్రిక్ తనిఖీల సమయంలో వేలి ముద్రలు పడకపోయినా, ఇతరేతర సాంకేతిక సమ స్యలు తలెత్తినా.. పరీక్ష కేంద్రంలో అందుబాటులో ఉండే నిర్దేశిత ఫార్మాట్‌లో అభ్యర్థి సంతకంతో కూ డిన లెటర్ తీసుకుని, మాన్యువల్‌గా ఐడీ వెరిఫికేషన్ చేసి పరీక్ష రాసేందుకు అనుమతి ఇస్తామని ఎన్‌టీఏ తెలిపింది. ఎండల తీవ్రత ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు పారదర్శకమైన బాటిల్‌లో నీళ్లను తమతోపాటు లోపలికి తీసుకెళ్లవచ్చు. డయా బెటిస్‌తో బాధపడే విద్యార్థులు షుగర్ ట్యాబ్లెట్లు, అరటి పండ్లు, యాపిల్, నారింజలను వెంట తీసుకెళ్లేందుకు అనుమతి ఉంది.

### నిర్దేశిత సమయంలోపే చేరుకోవాలి

విద్యార్థులు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. మధ్యాహ్నం 1:30 గంటలకు పరీక్ష కేంద్రం గేటు మూసివేస్తారు. సంప్రదాయ, మతపరమైన దుస్తులు, పూర్తి చేతుల దుస్తులు ధరించే విద్యార్థులు తనిఖీల కోసం ముందే కేంద్రానికి చేరుకోవాలి. విద్యార్థులు తమతో పాటు అడ్మిట్ కార్డు ప్రింట్, ఒక ఒరిజినల్ ఫొటో ఐడీ కార్డు, అటెండెన్స్ షీట్ కోసం రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను తప్పనిసరిగా తెచ్చుకోవాలి. విద్యార్థుల కోసం ఎన్‌టీఏ 91 78279 80287 నంబరుతో ఒక అధికారిక వాట్సప్ నెంబరును ప్రకటించింది. 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' పేరుతో ఉండే ఈ ఖాతాకు బ్లూ టిక్ ఉంటుంది. విద్యార్థుల పరీక్ష కేంద్రాల వివరాలు, అప్‌డేట్‌లు ఈ నంబరు నుండే పంపుతామని తెలిపింది. బ్లూటిక్ లేకుండా తమ పేరుతో ఏమైనా మెసేజీలు వాట్సప్‌కు వస్తే వాటిని నమ్మవద్దని సూచించింది. అధికారిక ఎస్ఎంఎస్‌లు ఎన్ఐసీపీఈపీ అనే ఐడీ నుంచి, ఈ మెయిల్లు నో-రిప్లై.నీట్.ఎన్‌టీఏఎట్ఎన్ఐసీ.ఇన్ నుంచి వస్తాయని పేర్కొంది. కాగా, తెలంగాణలో మొత్తం 199 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 73,024 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు నమోదు చేసుకున్నారు. గత నెలలో జరిగిన నీట్ పరీక్షకు 71,304 మంది హాజరయ్యారు.

# పాస్‌పోర్ట్ సేవల్లో దేశానికే ఆదర్శం

- తెలంగాణ పోలీసులకు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు అందుకున్న డీజీపీ ఆనంద్

**హైదరాబాద్/న్యూఢిల్లీ, జూన్ 19 (వార్త వేదిక సూర్య):**


పాస్‌పోర్ట్ ధ్రువీకరణ ప్రక్రియలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తున్నందుకు తెలంగాణ పోలీసులకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మక ''ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్''ను ప్రదానం చేసింది. ఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన పాస్‌పోర్ట్ సేవ దివస్ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చేతుల మీదుగా రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ మాట్లాడుతూ... పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో పోలీస్ వెరిఫికేషన్ అత్యంత కీలకమైనదని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వాడుకుంటూ క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని చెప్పారు. పోలీసు సిబ్బంది నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. 2025-26లో రాష్ట్రంలో అందిన 8,67,741 పాస్‌పోర్ట్ దరఖాస్తుల్లో ఇప్పటికే 8,67,452 (99శాతం) దరఖాస్తుల ధ్రువీకరణను విజయవంతంగా పూర్తి చేశామని, అంతకుముందు 2024- 25ఆర్థిక సంవత్సరంలో 8.06 లక్షల దరఖాస్తుల వెరిఫికేషన్ సగటున ఏడు రోజుల్లోపే పూర్తయిందని తెలిపారు. ప్రస్తుత డీజీ సీవీ ఆనంద్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న కాలంలో (2013-16).. పాస్‌పోర్ట్ ఉధ్రువీకరణ ప్రక్రియ వేగవంతం చేయడానికి 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. దీనిని 2015 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. నాటి నుంచి ఇప్పటివరకు తెలంగాణ పోలీసులకు ఈ విభాగంలో లభించిన 7వ జాతీయ అవార్డు కావడం గమనార్హం.

# టెన్త్ సప్లిమెంటరీలో 82.39% ఉత్తీర్ణత

- టాప్‌లో ప్రకాశం... లాస్ట్‌లో ఎన్టీఆర్

**అమరావతి, జూన్ 19(వార్త వేదిక సూర్య):**

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో 82.39 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 94,990 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 78,261 మంది ఉత్తీర్ణులయ్యారు. మంత్రి లోకేశ్ శుక్రవారం ఎక్స్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. అబ్బాయిల కంటే అమ్మాయిలు 4.93 శాతం అదనంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో ప్రకాశం జిల్లా 97.96 శాతం ఉత్తీర్ణతతో టాప్‌లో ఉండగా, ఎన్టీఆర్ జిల్లా 63.18 శాతంతో చివరన నిలిచింది. శనివారం నుంచి 26వ తేదీ వరకూ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో సబ్జెక్టుకు రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.వెయ్యి చెల్లించాలి.





## 'గాంధీ సరోవర్'కు కేంద్రం ఓకే

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సమైక్యత, గాంధీ విలువలకు సంకేతంగా చేపడు తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పరంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో మహాత్ముడి సిద్ధాంతాలను ప్రచారం చేసే విజ్ఞాన కేంద్రం, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం నిర్మిం చనున్నారు. ఇందుకు రక్షణ శాఖ భూములు కూడా అవసర మైనందు వల్ల కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తాజాగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతి మంజూరు చేయడంతో పనులు ముందుకు సాగనున్నాయ. మరోవైపు ఈ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు.

### 153 అడుగుల బాపూ విగ్రహం..

బాపూ ఘాట్ అభివృద్ధి పనుల్లో భాగంగా.. 150 నుంచి 153 అడుగుల ఎత్తులో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయను న్నారు. బాపు బొమ్మను ప్రతిష్ఠించే పీఠం ఎత్తు 100 మీటర్ల వరకూ ఉండనుంది. దీంతోపాటు.. గాంధీ సిద్ధాంతాలు, జీవిత విశేషాలను తెలిపే మ్యూజియం, ధ్యాన గ్రామం, చేనేత శిక్షణ కేంద్రం, లండన్‌ఐ తరహాలో చరఖా వంటివాటిని ప్రధా న ఆకర్షణగా ఏర్పాటు చేయనున్నారు. సందర్శకులను ఆకట్టు కునేలా వీల్ ఆఫ్ లైఫ్ పేరుతో నిర్మాణాలు చేపట్టనున్నారు. సుందరమైన పార్కులు ఏర్పాటు చేసి.. వాకింగ్, సైక్లింగ్ ట్రాక్ లను, బోటింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తేనున్నారు. మూసీ, ఈసీ నదులు సంగమించే ఈ ప్రాంతంలో గాంధీ అస్థికలను కలిపిన చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేస్తోంది. కాగా.. ఈ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములను వినియోగించుకోవడానికి అనుమతిచ్చిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలి పారు. మూసీ పునరుజ్జీవంతోపాటు.. ఆ నదీ తీరాన్ని పర్యావ రణ, సాంస్కృతిక, ప్రజాప్రయోగ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజన్‌లో కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన అనుమతి కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రజాస్థలాలు, సాంస్కృతి క కేంద్రాలు, పర్యాటక ఆకర్షణలు అందుబాటులోకి వస్తాయ ని సీఎం తెలిపారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక బదిలీ జరిగిం ది. అగ్నిమాపక శాఖలో రీజనల్ ఫైర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న హరినాథ్ రెడ్డిని.. మూసీ రివర్ ఫ్రంట్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్ కో-ఆర్డినే షన్)గా నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచే సింది. ఆయన ఏడాది పాటు ఈ పోస్టులో కొనసాగు తారు. ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. గతంలో హెచ్ఎండీఏలో సీఐవో, ఓఎస్డీగా బాధ్యతలు చేపట్టిన హరినాథ్‌రెడ్డి.. హైదరాబాద్‌కు ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ సిటీ' అవార్డు రావడంలో కీలకంగా వ్యవహరించారు.

## సోమవారం విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి)

ముందస్తు అనుమతులు, జనం రద్దీని నియంత్రించడంలో విఫలమవడం వంటి అంశాలపై ఆధారాలు సేకరించారు. ఈ కేసులో 23 మందిని నిందితులుగా చేరుస్తూ నాంపల్లి కోర్టులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో నిర్లక్ష్యం వహించినందుకు గానూ సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితులుగా చేర్చారు. వాదనల అనంతరం తుది తీర్పు : జనం భారీగా తరలివచ్చే అవకాశం ఉందని తెలిసి కూడా సరైన జాగ్రత్తలు, ముందస్తు సమాచారం లేకుండా థియేటర్‌కు రావడం ద్వారా తొక్కిస లాటకు కారణమయ్యారనే ఆరోపణలతో హీరో అల్లు అర్జున్ ను ఏ-11గా పోలీసులు కేసులో చేర్చారు. పోలీసులు సమ ర్పించిన ఛార్జిషీట్‌ను పరిశీలించిన నాంపల్లి కోర్టు, ఈ కేసులో ప్రాథమిక ఆధారాలను బట్టి 19 మంది నిందితులకు సమన్లు జారీ చేసింది. సోమవారం నాడు నిందితులంతా తప్పనిసరిగా కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. సోమవారం నాడు అల్లు అర్జున్, సంధ్య థియేటర్ యాజమాన్యం కోర్టుకు హాజరై తమ వాంగ్మూలాన్ని నమోదు చేసిన తర్వాత, న్యాయస్థానం ఈ కేసులో అధికారికంగా ప్రక్రియను ప్రారంభించనుంది. సాక్షుల విచారణ, ఇరుపక్షాల వాదనల అనంతరం ఈ కేసులో తుది తీర్పు వెలువడనుంది.

## పోరాటాల గడ్డ తెలంగాణ

**హైదరాబాద్/జూన్ 19(వార్త వేదిక సూర్య):**

'తెలంగాణ పోరాటాల గడ్డ. ఇక్కడి త్యాగాలు నాకు స్ఫూ ర్తినిచ్చాయి. నేను తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నవాడిని. తెలంగాణ గడ్డ నుంచే జనసేన ప్రస్థానం మొదలైంది.' అని ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పవ న్ కళ్యాణ్ చెప్పారు. తెలంగాణ ఆకాంక్షలు, ఆశలు ప్రతిఫ లించేలా, ప్రతిబింబించేలా సిద్ధాంతపరమైన భావజాలంతో తెలంగాణలో జనసేన పార్టీ తన రాజకీయ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందన్నారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాద్‌లోని మణికొండలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణలో పార్టీ ప్రయాణం ఎలా ముందుకు సాగించాలనే దానిపై వారికి దిశానిర్దేశం చేశారు. 'రాజకీయాల్లో ప్రజల సమస్యలు వినే ఓపిక అవసరం. ఓ వ్యక్తి తన సమస్యను చెప్పుకునేందుకు మన దగ్గరకు వస్తున్నారంటే వారిని మొదట గౌరవించాలి. వారి సమస్యను సావధానంగా వినాలి. పరిష్కారాన్ని కనుగొనాలని చెప్పారు. తెలంగాణ దేశానికి గుండెకాయ లాంటిదన్నారు. తెలంగాణలో గొప్ప మేధావులు, పోరాట యోధులు, కవులు, కళాకారులున్నారని, దాశరథి కృష్ణమాచార్యులు, చాకలి ఐలమ్మ, కాళోజీ, సర్వాయి పాపన్న వంటి ఎందరో గొప్పవా రు జీవించిన ఈ నేల జనసేన పార్టీకి కీలకం కానుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, కోశాధికారి ఏవీ.రత్నం, తెలంగాణ ఇన్‌చార్జి ఎన్.శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారాం రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్‌ను బొందపెట్టిన సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని, రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,600 మంది రైతులు మరణిస్తే, రైతుబీమా ఎక్కడా ఆగలేదని మంత్రి తుమ్మల చెప్పడం సిగ్గుచేటన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 20, 2026
సంపుటి : 2 సంచిక : 31
Follow:

# రాజేంద్రనగర్‌లో జనసేన జెండా ఎగరవేయడమే లక్ష్యం

### -పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన గోదాల భాస్కర్, అనుచరులు





**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి, రానున్న రోజుల్లో పార్టీ జెండాను విజయవంతంగా ఎగరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని జనసేన నాయకుడు గోదాల భాస్కర్ స్పష్టం చేశారు. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు కొత్త ఊపు తీసుకొచ్చేలా హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గైడ్ ప్రాంతానికి చెందిన గోదాల భాస్కర్ తన అనుచరులు, పలువురు యువ నాయకులు, కార్యకర్తలతో కలిసి జనసేన పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ స్వయంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం గోదాల భాస్కర్ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వం తనను ఎంతగానో ఆకర్షించాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న జనసేన పార్టీకి ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి బస్తీలో జనసేన పార్టీని తీసుకెళ్లి బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. యువత, మహిళలు, సామాన్య ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

రాజేంద్రనగర్ ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, నిరుద్యోగం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తామని గోదాల భాస్కర్ హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రభావాన్ని చాటుతూ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, కోటిరెడ్డి, కే. ప్రదీప్‌కుమార్, లక్ష్మణ్, సుధాకర్‌తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సంకల్పించారు. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు ఈ చేరికలు మరింత బలాన్నిస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు.






## అర్హులు ఓట్లు తొలగకుండా అప్రమత్తంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక సాయి కుమార్

**సికింద్రాబాద్, జూన్ 19(వార్త వేదిక సూర్య)**

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు ఆదేశాల మేరకు శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక సాయి కుమార్ పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంతో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సాయి, లత, బాబిత తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు తొలగకుండా అప్రమత్తంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు - పాక సాయి కుమార్

**సికింద్రాబాద్, జూన్ 19(వార్త వేదిక సూర్య)**



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు ఆదేశాల మేరకు శుక్రవారం బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక సాయి కుమార్ పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంతో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సాయి, లత, బాబిత తదితరులు పాల్గొన్నారు.

## వాంబే కాలనీలో ప్రజా సమస్యలపై స్పందించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవ్‌పల్లి డివిజన్ వాంబే కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలో నెలకొన్న పలు సమస్యలను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా వేసవి కాలం కారణంగా తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆర్‌జీకే క్వార్టర్స్ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ దెబ్బతినడం, భవనాల బాల్కనీల మరమ్మతులు వంటి సమస్యలపై కూడా అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా స్థానిక నాయకులకు ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారించాలని సూచించిన ఆయన, ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, సంతు గౌడ్, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీ, శోభ, బబ్లూ, పృథ్వీరాజ్, అరుణ్, మజర్ భాయ్, ఎన్ను శంకర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడిబాట: కోకాపేట ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస మహోత్సవం

### -హాజరైన ఎంఈఓ వెంకటేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి

### - అట్టహాసంగా నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం

**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**




కోకాపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఒకటో తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి వెంకటేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే సరైన వేదికలని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నూతనంగా చేరిన చిన్నారులకు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. ఈ విద్యా ఉత్సవంలో మాజీ కౌన్సిలర్లు శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, విజయ్ బాబు, మాజీ సర్పంచ్ యాదగిరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు రాములు, హీర్య, అర్చన, గీత, అఖిలాండేశ్వరి, గాయత్రి, రేష్మ, రాధిక, రూప మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జూన్ 21న సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ప్రమాణ స్వీకారం

**సికింద్రాబాద్, జూన్ 19(వార్త వేదిక సూర్య)**

ఈ నెల 21న ఆదివారం రోజున సికింద్రాబాద్ నియోజకవర్గం అంబర్ నగర్ కమ్యూనిటీ హాల్లో నూతనంగా ఎన్నుకోబడిన సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేనేత వర్గాల చపిల్ చిక్ దేవదాస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్య దేవదాస్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, జనరల్ సెక్రెటరీ కళ్లేపల్లి రాజు రానున్నారు. కావున ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘ అధ్యక్షులు మంద జగన్ పిలుపునిచ్చారు.

## తార్నాక డివిజన్లో ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన

**సికింద్రాబాద్, జూన్ 19(వార్త వేదిక సూర్య)**

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా తార్నాక డివిజన్ సండే మార్కెట్ లేన్, గోకుల్ నగర్ పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటరు వివరా లను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని పేర్కొ న్నారు. అదేవిధంగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయిం చుకోవడం, సవరణలు చేయించుకోవడం, కొత్త ఓటర్లను నమో దు చేయించడంవంటిఅంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## మణికొండలో జనసేన తెలంగాణ రాష్ట్ర నూతన కార్యాలయం ప్రారంభం

### - తెలంగాణలో పార్టీ బలోపేతంపై 'జనసేనాని' దిశా నిర్దేశం

**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ జనసేన పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం కాగా, ఈ సందర్భంగా నూతన కార్యాలయ ప్రాంగణంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. జనసేనాని జెండా ఎగురవేయడంతో అక్కడికి చేరిన వేలాది మంది కార్యకర్తలు, నాయకులు హర్షధ్వానాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కార్యాలయ పరిసర ప్రాంతాలన్నీ జనసేన పార్టీ జెండాలు, బ్యానర్లు, రంగురంగుల ఫ్లెక్సీలతో కళకళలాడాయి. రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు తెల్లవారుజాము నుంచే తరలిరావడంతో మణికొండ ప్రాంతం జనసంద్రంగా మారింది. కార్యాలయ ప్రాంగణం అంతా కిటకిటలాడింది. పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేశారు. పవన్ కళ్యాణ్ రాకతో మణికొండ పరిసర ప్రాంతాలు 'జై జనసేన', 'సీఎం సీఎం' నినాదాలతో మారుమోగాయి. కార్యాలయం ప్రారంభించారు.

నూతన కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం పవన్ కళ్యాణ్

## చౌదరిగుడాలో రూ.200 కోట్ల 'యంగ్ ఇండియా' స్కూల్‌కు మార్గం సుగమం

### - స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా శంషాబాద్ మండలం చౌదరిగుడా గ్రామంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పాఠశాల స్థలాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, రహదారి అనుసంధానం తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా స్కూల్‌కు వెళ్లే అప్రోచ్ రోడ్డు సమస్యను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. రోడ్డు నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములను కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే భరోసాతో రైతులు కూడా సానుకూలంగా స్పందించ డంతో రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో నాణ్యమైన మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## భూసార రక్షణతోనే సుస్థిర వ్యవసాయం



### - ఐఐఓఆర్‌లో ఘనంగా 'ఖేత్ బచావో అభియాన్'

### - రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని శాస్త్రవేత్తల పిలుపు

**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

అడ్డగోలుగా రసాయన ఎరువులు వాడితే భూమి నిస్సారంగా మారి, భవిష్యత్ తరాలకు సాగు భూమి లేకుండా పోతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఐసీఏఆర్--భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఎరువుల సమతుల్య వినియోగం, పరిమిత రసాయన ఎరువుల వాడకం, నేల ఆరోగ్య నిర్వహణే ధ్యేయంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, రైతులు సాంప్రదాయ పద్ధతులను పక్కనబెట్టి అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం వల్ల సాగు ఖర్చులు పెరిగిపోతున్నాయన్నారు. దీనివల్ల పంట దిగుబడి తగ్గడమే కాకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని హెచ్చరించారు. రైతులు తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించి, భూమిలో ఉన్న లోపాలను బట్టే పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణ హిత వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారితో పాటు ఐఐఓఆర్ శాస్త్రవేత్తలు, టెక్నికల్ అసిస్టెంట్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్ టెక్నికల్ ప్రాజెక్ట్ స్టాఫ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ నిరుద్యోగులను మోసం చేసిన రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు

### - చిక్కుడపల్లి లైబ్రరీ విద్యార్థులు



**చిక్కడపల్లి, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

మోసపూరిత హామీలతో తెలంగాణ నిరుద్యోగులను మోసం చేసి, 20 మంది నిరుద్యోగులు చనిపోవడానికి కారణమైన రాహుల్ గాంధీ కి చిక్కడపల్లి విద్యార్థులు ఆవేదనతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారం కోసం 2023 నవంబర్ లో మా చిక్కడపల్లి లైబ్రరీ దగ్గరకి వచ్చినా రాహుల్ గాంధీ గారు మాతో టీ తాగుతూ బుజాల మీద చేయి వేసి..1) ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలుస్తాం2)బజాంఛ తరహాలో జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం అని హామీలిచ్చి నిరుద్యోగ యువతను మోసం చేసి 20మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న రాహుల్ గాంధీకి చిక్కడపల్లి లైబ్రరీ విద్యార్థులం ఆవేదనతో,బాధతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కొన్ని సూచనలు రాహుల్ గాంధీకి చెప్పటం జరిగింది.

1)అధికారం కోసం ఇంకా ఏ రాష్ట్రంలో ఉన్నా నిరుద్యోగులను మోసం చేయవద్దు అని

2)రాజ్యాంగాన్ని పట్టుకొని మానివేసి కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ విధంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించి రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ కి విరుద్ధంగా 29 లాంటి జీవోలు తీసుకొచ్చి ంఛ ర్ ఎఛ విద్యార్థులకు అన్యాయం చేస్తుంటే స్పందించటం నేర్చుకోమని

3)హిట్లర్ లాంటి వ్యక్తులు మా తెలంగాణకు జవీ అయ్యి కనీసం మా నిరుద్యోగులు కలిసి వినతి పత్రాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. దయచేసి ఇప్పటికైనా స్పందించి నోటిఫికేషన్స్ విడుదల చేయిస్తామని లైబ్రరీ వేదికగా కోరుతున్నాం జీూజ నేతలు కయ్యు వెంకటేష్,కిరణ్ రాథోడ్,రమేష్, కుమార్,శ్రీను,వెంకి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## లైకుల వేట.. ప్రాణం తీసిన కోబ్రా 'రీల్'!

### - సోషల్ మీడియా పిచ్చితో యువకుడి బలి

### - రాజేంద్రనగర్ పిల్లర్ నెంబర్ 258 వద్ద ఘోరం.. పాము పిల్ల కాటుతో 3 గంటల్లోనే మృతి

**రాజేంద్రనగర్, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ) :**

లైకులు, కామెంట్ల కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న నేటి యువత పిచ్చి పరాకాష్టకు చేరుతోంది. సోషల్ మీడియాలో 'హీరో' అయిపోవాలనే ఆరాటం, ఓ యువకుడిని శవంగా మార్చింది. ప్రమాదకరమైన విషసర్పంతో రీల్స్ చేయబోయి, అది కాటు వేయడంతో కేవలం మూడు గంటల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోయిన నరకం లాంటి ఘటన రాజేంద్రనగర్ పిల్లర్ నెంబర్ 258 వద్ద కలకలం రేపింది. స్థానికుల నుంచి అందిన నమ్మశక్యం కాని వివరాల ప్రకారం.. సదరు యువకుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అందుకోసం ఒక ప్రాణాంతక కోబ్రా (నాగుపాము) పిల్లను పట్టుకుని, చేతితో తిప్పుతూ వీడియోలు తీయడం ప్రారంభించాడు. నేను పామును పట్టుకున్నా" అని నెటిజన్లకు చూపించే లోపే, ఆ సర్పం ఒక్కసారిగా విరుచుకుపడి యువకుడి చేతిపై ఘాటుగా కాటు వేసింది. స్థానికుల నుంచి అందిన నమ్మశక్యం కాని వివరాల ప్రకారం.. సదరు యువకుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అందుకోసం ఒక ప్రాణాంతక కోబ్రా (నాగుపాము) పిల్లను పట్టుకుని, చేతితో తిప్పుతూ వీడియోలు తీయడం ప్రారంభించాడు. "నేను పామును పట్టుకున్నా అని నెటిజన్లకు చూపించే లోపే,

ఆ సర్పం ఒక్కసారిగా విరుచుకుపడి యువకుడి చేతిపై ఘాటుగా కాటు వేసింది. ఈ దారుణ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యూస్ కోసం, ఫాలోవర్ల కోసం ప్రాణాలను పణంగా పెట్టే ఇలాంటి వికృత చేష్టలకు ఎప్పుడు బ్రేక్ పడుతుందని ప్రశ్నిస్తున్నారు. వన్యప్రాణులతో, ముఖ్యంగా విషసర్పాలతో ఆటలాడితే యముడితో చెలగాటం ఆడినట్లేనని మండిపడుతున్నారు. ఇప్పటికైనా యువత ఇలాంటి వెర్రి సాహసాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ఫోన్ పిచ్చిపై కఠినంగా వ్యవహరించాలని హెచ్చరిస్తున్నారు.




# రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, జూన్ 19 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం రామన్నగూడెం స్టేజ్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పరిశీలించారు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, ప్రమాదంలో చిక్కుకున్న వాహనాల స్థితిగతులు, రహదారి పరిస్థితులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో పల్నాడు జిల్లా ముప్పాల మండలం కాకర్లపాలెం గ్రామానికి చెందిన కాకర్ల థామస్య (51), ప్రకాష్ రావు (35), అలాగే వరంగల్ ప్రాంతానికి చెందిన ఎస్ఎల్‌బీసీ (ఎస్. ఎల్. బి.సి) సైట్ ఇంజినీర్ సాయికుమార్ (20) మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే నాగార్జునసాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న విషయాన్ని ఎస్పీ తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య



సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం,సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణం, మద్యం సేవిచడం వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రయాణించే



సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వేగ పరిమితులను పాటించడం తో పాటు ఓవర్‌టేకింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## ఎన్. విజయ్ కుమార్ మృతి బాధాకరం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 19 ( వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )లో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించిన విజయ్ కుమార్ మరణ వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బాలు నాయక్ వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విజయ్ కుమార్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన మంచి ఉద్యోగి అని, ఆయన మృతి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా వైద్య శాఖకు, స్థానిక ప్రజలకు తీరని లోటని అన్నారు

విజయ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు

వారి వెంట దేవరకొండ ఎంపీడివో డానియల్ సూర్య తండా సర్పంచ్ నేనావత్ కవిత - లచ్చిరాం గారు, బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, హరీష్ రావు ను విమర్శిస్తే నాలుక కోస్తాం రేవంత్‌రెడ్డి

### రామావత్ రమేష్ నాయక్

దేవరకొండ జూన్ 19 (వార్తా వేదిక సూర్య )



శుక్ర వారం రోజున కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ మొన్న జరిగిన ఆరుట్ల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావును తాటి చెట్టు అంటూ వీధుల్లో పెరిగినట్టు పెరిగినవని వ్యక్తిగతంగా ద్వేషించడన్ని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని వ్యక్తిగతంగా తులనాడుతూ మాట్లాడడం తగదని మీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టినందుకు మా నాయకులను వ్యక్తిగతంగా దూషిస్తున్నవ్ తెలంగాణ భావి భారత పౌరులు విద్యార్థుల మాట్లాడిన బజారు భాష నీ దిగజారుడుతనానికి నిదర్శనం మీరు జరిగిన వాస్తవాలు చెప్పలేక అవినీతి బాగోతం బయట పడుతుందని మా నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి వాళ్లకు ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక మీ ప్రభుత్వం పైన వస్తున్నటు వంటి వ్యతిరేకతను కప్పిపుచ్చుకొవడం కోసం ఇవాళ మా నాయకులను వ్యక్తిగతంగా ద్వేషిస్తున్నావు బిడ్డ రేవంత్ రెడ్డి నువ్వు ప్రజలకి ఇచ్చిన 6 గ్యారంటిలు అమలు చేయడం చేతగాక ఇవాళ వ్యక్తిగతంగా దోషనకు దిగితే ఇలాగే నీ ధోరణి కొనసాగితే రాబోయే కాలంలో ప్రజలు నిన్ను గద్దె దింపి ఇంట్లో కూరుచొబెడతారు రేవంత్ రెడ్డి ఇంకోసారి ఇలాంటి వ్యక్తిగత దోషనాకు దిగితే నాలుక కోసి చేతిలో పెడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో పెద్ది శెట్టి సత్యనారాయణ, వరికుప్పల పాండు, దచేపల్లి నరేందర్, ముడిగా శేఖర్ యాదవ్, తోటపల్లి వెంకటేష్,మూడవత్ జగ్రు నాయాక్, నడికుడి రామాంజనేయ చారి, అందుగుల రాజేష్, కర్ణ కంటి రజనీకాంత్ , కొర్ర కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ -- చౌటుప్పల్ డివిజన్ సర్వసభ్య సమావేశం

నూతన డివిజన్ కార్యవర్గ ఎన్నిక చౌటుప్పల్ జూన్ 19 వార్తా వేదిక సూర్య

ఔలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి, జిల్లా కార్యదర్శి అమర్నాథ్, చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ డి.ఎస్. మల్లికార్జున, ఏఓ మాదా జానయ్య, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జి. వెంకటేష్, అదనపు కార్యదర్శులు పి. తిరుమలయ్య, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, ట్రెజరర్ సురేష్, ఆదనపు కార్యదర్శి నోముల యాదయ్య చౌటుప్పల్ మరియు భువనగిరి డివిజన్ కార్యవర్గ సభ్యులు, డివిజన్ సభ్యులు, లీడర్లు, సెక్షన్ లీడర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ శ్రీ డి.ఎస్. మల్లికార్జున మాట్లాడుతూ, విద్యుత్ ఉద్యోగులు 24 గంటలు ప్రజలకు నిరంతరాయంగా సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, విధి నిర్వహణలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## మారగోని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

చౌటుప్పల్ జూన్ 19 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి గ్రామానికి చెందిన మారగోని కుటుంబం సామాజిక సేవా కార్యక్రమాల కోసం “మారగోని ఫౌండేషన్”ను ప్రారంభించారు అతని మనవడు నేథన్ మారగోని పుట్టినరోజు సందర్భంగా ఎల్లగిరి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరితో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న 25 మంది విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు, చాక్లెట్లు మరియు కేక్ పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడీ పాఠశాలలో ఉన్న 20 మంది చిన్నారులకు స్లేట్లు, స్లేట్ పెన్సిల్స్ మరియు అవసరమైన ఇతర వస్తువులు పంపిణీ చేశారు.

# అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ విక్రయించే ప్రైవేట్ స్కూల్స్, బుక్ స్టాల్స్ పై చర్యలు తీసుకోవాలి

### పి.డి.ఎస్.యునల్లగొండ నగర కమిటీ డిమాండ్

నల్లగొండ బ్యూరో, జూన్ 19 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ బుక్ స్టాల్స్, స్కూల్స్ విచ్చల విడిగా విద్యార్థుల వద్ద అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నారని, విద్యాధికారులు, పాలక యంత్రాంగం చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుందని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు పోలె పవన్ ఆరోపించారు. పిడిఎస్ యూ నల్లగొండ నగర కమిటీ సమావేశం ఐ. లోకేష్ అధ్యక్షతన నల్లగొండలో జరిగింది. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా కేంద్రం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డాగా మారిందని అన్నారు. వేలకు వేలు డొనేషన్ ఫీజులు వసూళ్లు చేస్తూనే మరోవైపు టీసీ ఇవ్వడానికి పదిహేను వందల నుండి మూడు వేలు, అడ్మిన్ ఫీజు మూడు వేల రూపాయలతో పాటు పుస్తకాలకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు రూ.5 వేల నుండి పది రూ.15 వేల వరకు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసరం దండుకుంటున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. చర్యలు తీసుకోకుండా జిల్లాలో అధికార యంత్రాంగం మొద్దు నిద్రలో ఉన్నదని ఏద్దేవా చేశారు. కామన్ ఫీజులతో పాటు డ్రెస్, షూష్, టై,




బెల్ట్ తదితర వస్తువులు విద్యాసంస్థలలో విక్రయించరదనీ తెలిపారు. కొన్ని పాఠశాలలు ప్రైవేట్ బుక్ స్టాల్స్ కు కమిషన్ పద్ధతిలో పుస్తకాలు అమ్మడానికి ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులను ముక్కు పిండి ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే పాఠ్య పుస్తకాలను అధిక ధరలకు అమ్మే పాఠశాలలను, బుక్ స్టాల్స్ ను గురించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు ఐ. లోకేష్, శంకర్, డి. వెంకటేష్, రనదీప్, సురేష్ కుమార్, దీరజ్ కుమార్, ప్రభు, మధు సుధన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి

### స్వర్ణకారుల సహకార సంఘం ప్రచార కార్యదర్శి దాసోజు భాస్కర్

దేవరకొండ జూన్ 19 (వార్తా వేదిక సూర్య ):-




తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించమైనది అందులో భాగంగా ఈరోజు నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం పత్రం సమర్పించమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఏర్పాటు చేసినట్టుగా తెలంగాణ లోకూడా స్వర్ణ కారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని, 272 జి ఓ కచ్చితంగా అమలు చేసి అక్రమ రికవరీలనుండి కాపాడాలని, 50సంవత్సరాలు వయసు దాటిన నిరుపేద స్వర్ణకారులకు నేత, గీత కార్మికుల మాదిరిగా నెలకు అయిదు వేల రూపాయలు పెన్షన్ మంజూరు చెయ్యాలని, మార్వాడి, మరియు కార్పొరేట్ జ్యువలరీ షాప్ లను నియంత్రించి వెండి, బంగారం కార్మికులకు ఇరవై లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని, విపరీతంగా పెరిగిన వెండి, బంగారం ధరల కారణంగా పనులు నడవక అప్పులపాలయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న కుటుంబాలను ప్రభుత్వము ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర, మరియు నల్గొండ జిల్లా సంఘం పిలుపు మేరకు కొండ మల్లేపల్లి మండల రెవిన్యూ అధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర స్వర్ణకార సంఘం ప్రచారకార్యదర్శి దారోజు భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్నెకంటి అచ్యుత్ చారి, సహాయ కార్యదర్శి కొండోజు వినోద్, మండల అధ్యక్షులు మోర కిరణ్ బాబు, మాజీ అధ్యక్షులు మల్లోజు వీరా చారి,గౌరోజు శేఖర్,సుభాని, వెంకటేష్,అశోక్, హరికృష్ణ, పెరికేటి శేఖరాచారి, జానీ, పాండు, గౌరోజు శ్రీనివాసచారి, నాగారత్న చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి జూన్ 19 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, ఏఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ల పోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, డీసీసీ కార్యదర్శి ధనావత్ మోహన్ బాబు నాయక్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతి రెడ్డి, సర్పంచ్లు సోన్నాయిల రఘు,జేరిపోతుల కరుణాకర్, శివరాత్రి లావణ్య జహంగీర్,మాజీ ఎంపీటీసీ బోరెడ్డి హన్మంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కోట జహంగీర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,నాయకులు నరేందర్, తరుణ్, వెంకటేష్, జగదీష్ బొల్లారం, అన్నోజు ఆనంద్ చారి, గోపాల్, బాలకృష్ణ, ఆకుల అమరేందర్, బండారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం




### పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే

దేవరకొండ జూన్ 19 (వార్తా వేదిక సూర్య:-

కొండమల్లేపల్లి మండలం గుర్రపుతండ గ్రామ పంచాయతీ పరిధిలో రామావత్ పుల్లి-బిచ్చు గార్లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశ వేడుకలో ప్రత్యేక పూజల్లో పాల్గొని నూతన గృహంలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు

అనంతరం మండలంలోని కేశ్య తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ రామావత్ రాజు నాయక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. చాలామంది రోడ్డు ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలు కావడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు

వాహనదారులు అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కుటుంబ సభ్యులు సురక్షితంగా ఇంటికి చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు

ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు

ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు మార్కెట్ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ పిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణు రెడ్డి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు లాలూ నాయక్ కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్ ఎస్సై అజ్మీర రమేష్ నాయక్ స్థానిక సర్పంచ్ రాజు నాయక్ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



### పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 19 (వార్తా వేదిక సూర్య):-

లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని డిండి మండల కేంద్రంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ (బాలికల) స్కూల్ మరియు జూనియర్ కాలేజ్‌లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, విద్యార్థినులకు బ్రెడ్ ప్యాకెట్లు మరియు అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. అలాగే దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుండి నేటి వరకు నెహ్రూ-గాంధీ కుటుంబం దేశ నిర్మాణంలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో, పేద ప్రజల సంక్షేమంలో విశేష సేవలు అందించిందని తెలిపారుప్రజల హక్కుల కోసం, సామాన్యుల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు

**ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చేసుకోవడమే మనందరి లక్ష్యమని అన్నారు**

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు


ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
తుర్కపల్లి జూన్ 19 వార్తా వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, ఏఐసిసి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల పోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, డీసీసీ కార్యదర్శి ధనావత్ మోహన్ బాబు నాయక్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతి రెడ్డి, సర్పంచ్లు సోన్నాయిల రఘు,జేరిపోతుల కరుణాకర్, శివరాత్రి లావణ్య జహంగీర్,మాజీ ఎంపీటీసీ బోరెడ్డి హన్మంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కోట జహంగీర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,నాయకులు పాల్గొన్నారు


# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ జూన్ 19 వార్తా వేదిక సూర్య

కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా, అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. , దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గారు, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ గారు,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి గారు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 20, 2026
సంపుటి : 2 సంచిక : 31
Follow:



# "మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ తల్లి మరణం" పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 19 (వార్త వేదిక సూర్య ):-

దేవరకొండ మండలం, సూర్యతండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ తల్లి మతి గోరి మరణించిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతురాలి భౌతికకాయానికి నివాళు లర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం నారాయణ గారిని మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, తల్లిని కోల్పోవడం కుటుంబానికి తీరని విషాదమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ బాధను తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబనికి ఆర్థిక సహాయం

గట్టుప్పల. జూన్19.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండలం ధర్మాతండా కు చెందిన కరంటోత్ లింగనాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి స్నేహితులు మృతుడి కుటుంబన్ని పరామర్శించి 2012-13 విద్యా సంవత్సరం సిద్దార్థ హైస్కూల్ మిత్రులు వారి కుటుంబనికి 21.000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.భవిష్యత్ లో వారి కుటుంబనికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. కంచుకట్ల రాకేష్, కమ్మం రాజశేఖర్, అందిర్క రవితేజ, చిలువేరు ప్రశాంత్, నల్లవెల్లి శ్రీషేలం,పాల్గొన్నారు

## నీట్ యూజీ- 2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జూన్ 19 (వార్తా వేదిక సూర్య )

ఈనెల 21 న నిర్వహించనున్న నీట్ యూజీ- 2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "నీట్ -2026 " రీ ఎగ్జామినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశాల మేరకు నీట్ ( యుజి)- 2026 రీ ఎగ్జామినేషన్ ను ఈనెల 21 న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గతంలో నిర్వహించిన నీట్ తో పోలిస్తే ఈ విడత నిర్వహించనున్న నీట్ పరీక్షలో వచ్చిన మార్పులు తెలియజేస్తూ అభ్యర్థులకు ఈ విడత 15 నిమిషాలు అదనపు సమయం ఇచ్చారని, అలాగే దివ్యాంగులకు 65 నిమిషాలు అదనపు టైము ఇవ్వబడుతుందని (అనగా 6.20 వరకు) తెలిపారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా అన్ని సెంటర్లకు సిఆర్పిఎఫ్ బలగాలను కేటాయించారు. నల్గొండకు 15 మందిని కేటాయించగా, మొత్తం 7 కేంద్రాలు ఉండగా, కేంద్రానికి ఇద్దరు చొప్పున నియమించడం జరిగింది.

**నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు**

అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లి వారి హాల్ టికెట్ నెంబర్ అన్ని వివరాలు చూసుకోవాలి. తిరిగి నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కొత్త అడ్మిట్ కార్డు ను డౌన్లోడ్ చేసుకోవాలని. అడ్మిట్ కార్డు తో పాటు, పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని. పాత అడ్మిట్ కార్డు చెల్లదు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తడిచిపోకుండా పారదర్శకంగా కనిపించే కవర్లో పెట్టుకుని రావాలని పేర్కొన్నారు.

**అధికారులకు సూచనలు**

పరీక్ష నిర్వహించే 21 వ తేదీ న జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని.వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని అలాగే ప్రతి కేంద్రం వద్ద తనిఖీ జాగ్రత్తగా నిర్వహించాలని. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సీసీ కెమెరాలు ,జామర్లు అన్ని ఏర్పాట్లను ముందే చేయాలని అన్నారు. నల్గొండ జిల్లాలో 7 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది. 4 రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందని. ప్రతిరూట్ కు సెక్టోరియల్ మెజిస్ట్రేట్ కూడా ఉంటారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహణలో ఉన్న సీరియస్ ను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ప్రతి కేంద్రం పైన ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇదివరకే నీట్ కు సంబంధించిన మెటీరియల్ అంతటిని ఆయా కేంద్రాలకు చేరుకునే విధంగా జిల్లాకు రావడం జరిగింది. సంబంధిత తహసిల్దారులు ముఖ్యంగా నల్గొండ, నార్కెట్ పల్లి తహసిల్దార్లు ఆయా కేంద్రాలకు కేటాయించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముందుగానే కేంద్రాలను సందర్శించి పరీక్ష రోజున పరీక్ష కేంద్రం లో బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష రోజున నల్గొండ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని ఆర్టీసీ ద్వారా పరీక్ష కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయాలని.ఈ విషయాన్ని ముందుగానే అభ్యర్థులందరికీ తెలిసేలా చేయాలని చెప్పారు. ముఖ్యంగా ఈ విడత నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి చార్జీలు లేకుండా ప్రభుత్వం బస్సు సౌకర్యాన్ని కల్పించనుంది.అయితే అభ్యర్థితో పాటు, వచ్చే తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు చార్జీలు యధావిధిగా చెల్లించవలసి ఉంటుంది.ఆర్టీసీ ద్వారా బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీవో ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్లేలా ఆటోలు కూడా ఏర్పాటు చేయాలి. డిపో మేనేజర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అభ్యర్థితో పాటు, పరీక్ష కేంద్రంలోకి ఎవరిని అనుమతించకూడదు. తల్లిదండ్రులకు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు. మధ్యాహ్నం 1:30 తర్వాత ఎట్టి పరిస్థితులలో పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించడం జరగదు. పరీక్ష కేంద్రం వెలుపల అభ్యర్థులు పాటించవలసిన సూచనలపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. పరీక్ష కేంద్రాలలో తాగునీరు ,టాయిలెట్స్ ప్రతికేంద్రంలో ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయాలి.

# 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు పారదర్శకంగా జరగాలి



## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 19 (వార్త వేదిక సూర్య ):-

2వ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియపై హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల అమలు, అర్హుల ఎంపిక, ప్రభుత్వ మార్గదర్శకాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, దేవరకొండ నియోజకవర్గ పరిధిలో 226 గుడిసెలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని, ఆ కుటుంబాలందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే స్లాబ్ లేకుండా కేవలం గోడలతో ఉన్న అసంపూర్తి ఇళ్లకు పైకప్పు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులను ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అనర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అర్హతల పరిశీలనను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. మొదటి



విడతలో ఎక్కడైనా సాంకేతికపరమైన లోపాలు లేదా అవకతవకలు చోటుచేసుకుని ఉంటే, రెండో విడతలో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. "అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందాలి. దేవరకొండ నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని పేద కుటుంబం ఒక్కటీ మిగలకూడదు. ప్రభుత్వ విధానాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో ఎంపికలు జరగాలి" అని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం

**బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ జూన్ 19 (వార్తా వేదిక సూర్య ):-

తెలంగాణలో విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు అని ఆయన తెలిపారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో అనేక కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని ఆయన అన్నారు.విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.గురుకుల విద్యాసంస్థలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, మౌలిక సదుపాయాల కొరత, సిబ్బంది సమస్యలు, విద్యార్థుల భద్రత వంటి అంశాలను పట్టించుకోకుండా గురుకుల వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ ప్రచారాన్ని పక్కనపెట్టి విద్యార్థుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# "వన మహోత్సవం"ంలో పాల్గొన్న బాలు నాయక్

దేవరకొండ జూన్ 19 (వార్తా వేదిక సూర్య ):-

నల్లగొండ జిల్లా డిండి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన "వ మహోత్సవం" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ బిసన్న మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో పోలీస్ శాఖ కూడా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మంచి అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి సర్కిల్ పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## దేవరకొండ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

దేవరకొండ, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ):-

టిపిసిసి యస్సీ విభాగం చెర్మెన్ , మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను టిపిసిసి యస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యేకుల రాజారావు ఆధ్వర్యం లో అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మహా లక్ష్మి మహిళా మండలి అధ్యక్షురాలు గాజుల యాదమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యేకుల సురేష్, బోయిని చంద్ర మౌళి, బత్తుల దినకర్, కొరెక్క చెన్నయ్య, దుమ్మిద రమేష్ అభిమానులు పాల్గొన్నారు

## నల్గొండ లో ఎన్పీఎస్ సంచయ్ పథకం పై అవగాహన కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, జూన్ 19 (వార్తా వేదిక సూర్య )

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పి.ఎఫ్.ఆర్.డి.ఏ) వ్యవసాయదారులు, వ్యవసాయ రంగ కార్మికులు, అనుబంధ రంగాల్లో పనిచేసే వారు, అధికారిక పెన్షన్ సదుపాయం లేని నానో సంస్థల కోసం ప్రత్యేకంగా ఎన్పీఎస్ సంచయ్ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని అధికారులు తెలిపారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పి.ఎఫ్.ఆర్.డి.ఏ) మార్గదర్శకాల మేరకు, అసంఘటిత, గ్రామీణ ప్రజల్లో పెన్షన్ చేర్పు, ఆర్థిక భద్రతను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్.ఎల్.బి.సి), నల్గొండ లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యం లో నల్గొండలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్.పి.ఓ ) సభ్యులు, గ్రామీణ కళాకారులు, అనుబంధ రంగ కార్మికులు, చిన్న వ్యాపారవేత్తలలో పెన్షన్ చేర్పును మరింత విస్తరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఎఫ్.ఆర్.డి.ఏ అధికారులు ఎన్పీఎస్ సంచయ్ పథకం పై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చి, పాల్గొన్న వారితో పరస్పర చర్చ నిర్వహించారు. ఇందులో పథకం ప్రత్యేకతలు, అర్హత ప్రమాణాలు, చందా చెల్లింపు ఎంపికలు, నమోదు ప్రక్రియ గురించి వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, బ్యాంకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సంభావ్య లబ్ధిదారులను చురుకుగా గుర్తించి, వారికి సులభమైన నమోదు ప్రక్రియను కల్పించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లో ప్రభుత్వ సహకారంతో ఆర్థిక చేర్పు కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.ఎఫ్.ఆర్.డి.ఏ అధికారులు, జిల్లా పరిపాలన అధికారులు, నాబార్డ్ , ఎస్.ఎల్.బి.సి అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

నల్లగొండ బ్యూరో, జూన్ 19 (వార్తా వేదిక సూర్య )

ఓటరు జాబితా సమగ్ర సవరణలో భాగంగా నల్గొండ జిల్లాలో బీఎల్ఓలు, బీఎల్ఏలకు శిక్షణ పూర్తయిందని, మరోసారి జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ జాబితా సమగ్ర సవరణపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సీఈఓ కు వివరిస్తూ ఎన్యుమరేషన్ ఫారాలు జిల్లాకు చేరుకున్నాయని, వాటిని త్వరలో మండలాలకు పంపిణీ చేస్తామని సర్ పై ఓటర్లలో అవగాహన పెంచేందుకు జిల్లా, మండల కేంద్రాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బీఎల్ఓ యాప్ను కూడా అందరికీ డౌన్లోడ్ చేయించామని తెలిపారు.






## ఉప సర్పంచ్ ల చెక్ పవర్ పై వస్తున్న వార్తలను ప్రభుత్వం వెంటనే ఖండించాలి

**బొట్ల కార్తీక్ (ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు)**

నల్లగొండ బ్యూరో, జూన్ 19 (వార్తా వేదిక సూర్య )

చెక్పవర్ రద్దు పై వస్తున్న వార్తలను ప్రభుత్వం ఖండించాలని రాష్ట్ర ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ కోరారు . శుక్రవారం నల్లగొండలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జోగు నగేష్ ఆధ్వర్యంలో ఈనెల 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే హలో ఉప సర్పంచ్.. చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసర్పంచ్ల చెక్ పవర్ రద్దు పై వస్తున్న వార్తలను ఖండించాలి అలాగే వార్డ్ మెంబర్లకు నెలకు 3000 లు ఉప సర్పంచ్ లకు 5000 లు గౌరవ వేతనం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒకవేళ ప్రభుత్వం ప్రకటించని ఎడల జూన్ 25 న ఇందిరా పార్క్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందిరాపార్క్ వద్ద ఈనెల 25న నిర్వహించే భారీ ధర్నాకు ఉప సర్పంచులు అంత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, మట్టా శ్రీనివాస్, కట్టంగూరు మండల అధ్యక్షుడు గోపగాని లింగమ్మ జానయ్య, అయితగోని వెంకటేశం, సతీష్, నవ్య అనిల్ కుమార్ గౌడ్, కదారి కొండల్, నక్క రాజేష్, మర్రి శివ తదితరులున్నారు.

## వేములపల్లి పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ టౌన్ జూన్ 19 వార్త వేదిక సూర్య



నల్గొండ జిల్లా వేములపల్లి పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. తనిఖీలో భాగంగా స్టేషన్లో నిర్వహిస్తున్న ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, బీట్లు, వారెంట్లు, పెండింగ్ కేసులు, కమ్యూనిటీ పోలీసింగ్ రికార్డులు తదితర పత్రాలను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నమోదైన రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర నేరాల వివరాలను సమీక్షించి, వాటి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు

గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు దేవాలయాలు మరియు ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు

దొంగతనాల నివారణకు రాత్రి వేళల్లో నైట్ బీట్లు వాహన తనిఖీలు అనుమానిత వ్యక్తులపై నిఘా చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు గ్రామాల్లో బీట్ అధికారులు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకోవాలని సూచించారు

పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు మరియు తరలింపు, పేకాట, గుట్కా మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సమాచారం సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు

అలాగే మహిళల భద్రత సైబర్ నేరాల నివారణయువతలో అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్ నిర్మూలన చర్యలు శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారుప్రజలకు సత్వర సేవలు అందించే విధంగా స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు

పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత సిబ్బంది హాజరు ఆయుధాల నిర్వహణ కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర స్పందన విధానాలను కూడా ఎస్పీ పరిశీలించి తగిన సూచనలు చేశారు

ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొంటూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్బి సీఐ ఆదిరెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, వేములపల్లి ఎస్.ఐ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఫ్రైడే డ్రై డే లో పాల్గొన్న ఎంపీడీఓ జలంధర్ రెడ్డి



**వలిగొండ: జూన్ 19 (వార్తా వేదిక సూర్య)**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ తో కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి ఆయన, లబ్ధిదారులు మరియు మేస్త్రీలు నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి వారం స్థితిగతులను సమీక్షించి నివేదించాలని దేశించారు.అనంతరం శుక్రవారం నిర్వహించే "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని పారిశుధ్యం మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో నిల్వ ఉన్న మురుగు నీటి ప్రాంతాలు మరియు దోమల వ్యాప్తికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడం జరిగిందని నిర్ధారించారు. దోమల పెరుగుదలను నివారించి, వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామంలో అవసరమైన మందులు మరియు వైద్య సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామం లో ఎక్కడా డెంగ్యూ మరియు ఇతర ఆరోగ్య సమస్యలు లేవు అని నిర్ధారించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎం పి డీ ఓ తో పాటుగా గ్రామ సర్పంచ్ , నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి, హెల్త్ సబ్ సెంటర్ వైద్య బృందం, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# నూతన బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలి

**- పల్లె దవఖాన కి ప్రహరి గోడ ఏర్పాటు చేయాలి**

**రామన్నపేట, (వార్త వేదిక సూర్య) జూన్ 19** :రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యా , వైద్యం , స్థానిక సమస్యలపై సర్వే, పరిశీలన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ ప్రశ్నించే ప్రజలుంటేనే పాలన మారుతుంది -- ప్రజల సమస్యలు పరిష్కారమైతేనే అభివృద్ధి సాధ్యం. అని వారు అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నారం రూట్ లో ఉన్న బ్రిడ్జ ప్రారంభానికి నోచుకోక , రవాణా సౌకర్యాలు మెరుగు పడక ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారని ఇంకా ఎన్నాళ్లకు...? బ్రిడ్జిని ప్రారంభిస్తారని అధికారులను ప్రశ్నించారు..? పల్లె దవఖాన లో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కనీసం గ్లూకోస్ , ఇంజక్షన్స్ వెయిటింగ్ మెషిన్ లాంటివి కల్పించాలని , ప్రహరి గోడ లేక మూత్రవిసర్జన చేస్తూ మద్యం





సేవించే అడ్డాగా మారిందని వెంటనే ప్రహరి గోడ నిర్మించాలని అధికారులను కోరారు.పాఠశాలలో దాదాపు తొమ్మిది లక్షలతో 8,9,10 వ తరగతి కి ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేసిన అవి పని చేయక విద్యార్థులకు అసౌకర్యంగా ఉండి ఎక్కడికక్కడ విరిగిపోతున్నాయని , కంప్యూటర్లు ఉన్న శిక్షణ ఇచ్చేవారు లేక నిరూపియోగంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కూర్చునే బెంచీలు విరిగిపోయి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

పాఠశాలకు పి ఈ టి , వాచ్ మెన్ , అటెండర్ , రికార్డ్ అసిస్టెంట్ ని నియమించాలని డిమాండ్ చేశారు.

గ్రామాలలో ఇలా ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం ప్రజలలో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ..

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వేముల సైదులు , గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య , జల్లెల మల్లేశం , నరసింహ , వెంకన్న , శివ సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే-డ్రై డేలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదగిరిగుట్ట జూన్19 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మండలం మసాయిపేట గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే-డ్రై డే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, పాత సామగ్రి , ఇతర ఉపయోగించని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల లోని కిచెన్ షెడ్, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు . డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సక్రమంగా తొలగింపు, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, ఎంపీడీవో , గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**మోత్కూరు, జూన్ 19 (వార్త వేదిక సూర్య ) :** మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, రెండో పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేలు రూపాయలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్, అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడుగు సుధాకర్, జిల్లా కార్యదర్శి దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మోత్కూరు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రెండోరోజు ( ముగింపు) రిలే నిరాహార దీక్షలల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, 2025 జనవరి నుంచి 2026 మే వరకు కార్మికుల వేతనాల నుంచి మినహాయించిన పీఎఫ్, ఈఎస్ఐ నిధులను వెంటనే జమ చేయాలని కోరారు. మోత్కూరు మున్సిపాలిటీలో గత సంవత్సరం నుంచి మున్సిపల్ కార్మికుల వేతనాల నుంచి పిఎఫ్, ఈఎస్ఐ పేరుతో కట్ చేస్తున్న డబ్బులు తక్షణమే కార్మికుల ఖాతాలను జమ చేయాలని, కార్మికులకు వారంతపు, పండుగ సెలవులు, ఎలాంటి శరతులు లేకుండా సెలవులు అమలు చేయాలని, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మే నెల జీతాన్ని రెండు మూడు రోజులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, పి ఎస్ సి కార్మికుల జీతం నుంచి కట్ చేసిన డబ్బులను తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో కౌన్సిల్ సమావేశం నిర్వహించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మెంట ఎల్లయ్య, యూనియన్ అధ్యక్షురాలు డి. లింగమ్మ, కే. లక్ష్మి, ఎన్. అండాలు, డి.మల్లమ్మ, సీహెచ్. అరవింద్,కె. అవినాష్, కె. స్వామి,ఎం.బిక్షం, డి.అండాలు, టి. వెంకన్న, ఎం. సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల్లో మనశ్శాంతి ప్రశాంతత

**- రాష్ట్ర బిఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి**
**- కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం**
**- హిమాయత్ నగర్ సోమేశ్వర ఆలయంలో కళ్యాణ మహోత్సవం**

**మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 19 (వార్తా వేదిక సూర్య) :** దేవాలయాల్లో మనశ్శాంతి ప్రశాంతత మానవుల్లో కలుగుతుందని రాష్ట్ర బి ఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంఘర్ మల్లేష్ లు పేర్కొన్నారు శుక్రవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలో గల సోమేశ్వర ఆలయంలో వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ జంగం యాదవ్ సభ్యులు శివరాజ్ రాజోలు కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పేద పండితులు నిర్వహించిన పార్వతి సమేత సోమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంత్రోత్సర్ణాల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో పచ్చని మామిడి తోరణాలు రంగురంగుల పూల అలంకరణలో ఆలయాన్ని అలంకరించి వేదికపై పార్వతి పరమేశులను ఏర్పాటు చేసి కళ్యాణాన్ని జరిపించారు ఈ సందర్భంగా వివిధ గ్రామాలతో పాటు హిమాయత్ నగర్ లోని మహిళలందరూ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు దీంతో పార్వతి సమేత సోమేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా తిలకించారు వేదపండితులు వేదమంత్ర చరణాలతో పార్వతి పరమేశ్వరుల వారి కళ్యాణోత్సవాన్ని వివరిస్తూ తెల్పడంతో ఎంతో వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంపల్లి అనంతరెడ్డి సంఘం మల్లేష్ తదితరులు పాల్గొని వారు మాట్లాడుతూ దేవాలయాల్లో మానవుని మనశ్శాంతి కలుగుతుందని అన్నారు భక్తితో ప్రజలు ఉన్నప్పుడే క్రమశిక్షణతో ఎంతో ఎదుగుతారని తెలిపారు అందుకే సనాతన ధర్మం దీనికి నిదర్శనమని



అన్నారు భక్తులు నిత్యం దేవుని ఆరాధించినప్పుడే మానవునిలో మంచి మార్గం ఏర్పడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజయ్య గణేష్ రాష్ట్ర అధ్యక్షురాలు కుమ్మరి మంజుల శివరాజ్. నాయకులు శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విట్టల్ మాల స్వామి ముదిగొండ రవి యాదవ్ మహిళలుభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల బస్సులను నిలిపివేయాలని పాటిమట్ల గ్రామసభ తీర్మానం

**మోత్కూరు, జూన్ 19 ( వార్తా వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బలోపతనికి గ్రామానికి వచ్చే ప్రైవేట్ పాఠశాలల బస్సులను నిలిపివేయాలని శుక్రవారం పాటిమట్ల గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి అధ్యక్షతన తీర్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు

మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచించే విధంగా ప్రోత్సహించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశం,స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య,, అంగన్ వాడి టీచర్ పుష్పలత, ఆశ వర్కర్ రేణుక, వి.బి.కే మానస,ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, మాజీ సర్పంచ్ రచ్చ సంజీవరెడ్డి గ్రామస్తులు రాచకొండ బాలరాజు,జి రాములు, బండారు ప్రవీణ్, పాండమ్మ, మహిళలు ఎల్లమ్మ, లక్ష్మి, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు యాదయ్య గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జూన్ 20, 2026
సంపుటి : 2, సంచిక : 31
Follow:




# పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి





**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జూన్ 19 :** రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బా ధ్యత. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యం అన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతా వరణం అందించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, వారి విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సేవా భావంతో ముందుకు రావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నర్సిరెడ్డి నియామకం



**మోత్కూరు, జూన్ 19 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మండలంలోని ముశిపట్ల గ్రామ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డిని నియమిస్తూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 8 మంది సర్పంచులు విజయం సాధించిన విషయం తెలిసిందే. మండలంలోని అందరి సర్పంచుల అభిప్రాయాలు, సూచనల మేరకు నర్సిరెడ్డిని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియమించినట్లు ఎమ్మెల్యే సామేల్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పైళ్ల నర్సిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే మందుల సామేల్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల,,జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరి కొండ పైన ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ

**- స్వామివారి నిత్య రాబడి**

**రూ.19.69 లక్షలు**



**యాదగిరిగుట్ట జూన్ 19 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవ ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ఉదయం అభిషేకం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి ఉంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఉంజల్ సేవను ఆలయ పురవీధులలో ఊరేగించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామివారి ఆలయ నిత్య రాబడి లో భాగంగా శుక్రవారం రోజున రూ. 19,69,494, ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు కిరణ్ కుమార్ చార్యులు, మురళి చార్యులు, సూపరిండెంట్ సీతారాం, సిబ్బంది కుమార్, ఎస్పీఎఫ్ సిబ్బంది మోహన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ రంగారెడ్డి జిల్లా సభ్యులగా బేగరి రాజు నియామకం

**- నియామక పత్రం అందజేసిన రంగారెడ్డి జిల్లా షెడ్యూల్, కులాల అభివృద్ధి శాఖ సూపర్డెంట్ శ్రీ యన్ చంద్ర శేఖర్**



**మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 19 (వార్తా వేదిక సూర్య ) :** మండల పరిధిలోని సురంగల్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ ఉ మానిట రింగ్ కమిటీ సభ్యుడిగా బేగరి రాజు ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నియమించడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా ఎస్సీ,ఎస్టీ విద్య, వైద్యం సమస్యలు పరిష్కారం చేయాలని ప్రజల అభివృద్ధి చెందాలని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతికై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి లోబడి రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కుల కోసం పోరాటం చేసి అనేక సమస్యలను పరిష్కారం చేసినటువంటి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజును గుర్తించి మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామానికి చెందిన బేగరి రాజు ను రంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ఉ కమిటీ సభ్యుడిగా ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని బేగరి రాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా తను చేసిన సేవలను గుర్తించి ఎస్సీ,ఎస్టీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి అధికారులకి సహకరించిన అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూముల సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**- మర్రిగూడెం సర్పంచ్ బోదాసు స్వప్న జగన్**



**యాదగిరిగుట్ట జూన్ 19 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో సర్పంచ్ బోదాసు స్వప్న జగన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని తన ముగ్గురు పిల్లలు వంగపల్లిలో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నటువంటి వారిని ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. అదేవిధంగా మిగతా పిల్లలు కూడా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీనివాసు ఊరిలో ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. సర్పంచును ఆదర్శంగా తీసుకొని మీరు కూడా అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి నాలుగవ వార్షికోత్సవం



**రామన్నపేట (వార్త వేదిక సూర్య ) జూన్ 19 :** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో బొడ్రాయి నాలుగో వార్షికోత్సవ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని. పంటలు బాగా పండాలని, ప్రజలు శాంతి సామరస్యాలతో వెలగాలని ఆకాంక్షించారు. శ్రీనివాస్ శర్మ అర్చకత్వం నిర్వహించారు. అనంతరం భక్తులకు పులిహోర, పాయసం ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్,గ్రామ పెద్దలు మామిడి పద్మా రెడ్డి, మాజీ సర్పంచులు కూనూరు రాములమ్మ రవికుమార్, కట్ట యాదయ్య,మామిండ్ల శేషాద్రి, ఉయ్యాల లక్ష్మి నర్సు,మన్నెం పద్మారెడ్డి,బూడిద నర్మద, యాదాసు శారద, నీల రజిత,మామిడి అంజిరెడ్డి, పాండు రెడ్డి, తాళ్లపల్లి జితేందర్, మన్నెం పద్మా రెడ్డి,తొలుపునూరి చంద్ర శేఖర్,మామిళ్ల కుమారస్వామి,మేక మల్లారెడ్డి,ఉడతల శ్రీనివాస్,తాళ్ళ వెంకటేశం,బూడిది మారయ్య పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మోత్కూరు, జూన్ 19 ( వార్త వేదిక సూర్య ):** ఏఐసిసి అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జినుకల కనకయ్య,పాలోజు శేఖరాచారి, పల్లపు సమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్టూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గువ్వ పరశురాములు ఏకగ్రీవ ఎన్నిక



**మోటకొండూరు,జూన్ 19(వార్త వేధిక సూర్య):** –కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు.. వర్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా గువ్వ పరశురాములు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ్ రాజ్ పంతులు మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన గువ్వ పరశురాములును కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన విప్ బీర్ల ఐలయ్య కి, మండల నాయకత్వానికి పరశురాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నెమ్మాని సుబ్రహ్మణ్యం, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, వర్టూరు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మొర శ్రీనివాస్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు మచ్చేందర్, బుచ్చిరెడ్డి, నవీన్, పద్మా రెడ్డి, యాదయ్య, లక్ష్మణ్, మచ్చయ్య, కుమార్, పోశయ్య, విట్టల్, నరసయ్య, ఎల్లారెడ్డి, మురళి, మహేందర్, మూటకొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**